## 3. క్లస్టర్ అంటే ఏమిటి?

### మోడల్ క్లస్టర్ పాఠశాల (MCS) ను ఎలా ఏర్పాటు చేస్తారు ?

ఈ కార్యక్రమాన్ని మండల స్థాయిలో అమలు చేయడానికి ప్రతిమండలాన్ని క్లస్టర్లుగా విభజిస్తారు. క్లస్టరు అంటే 5 నుండి 10 పంచాయితీల సముదాయం. మండల స్థితిగతులు, పాఠశాలల విస్తృతిని బట్టి ఈ క్లస్లర్ల సంఖ్య నిర్ణయిస్థారు.

ప్రతి క్లస్టరులోని ప్రాథమిక పాఠశాలలు మరియు ప్రాథమికోన్నత పాఠశాలలకు అందుబాటులో ఉండే ఒక ఉన్నత పాఠశాలను "మోడల్ క్లస్టరు పాఠశాలగా (MCS) " ఎంపికచేస్తారు మండలంలో ఉన్న ప్రతి పాఠశాలను, దగ్గరలో ఉన్న మోడల్ క్లస్టర్ పాఠశాలకు అనుసంధానం చేస్తారు.

### "మోడల్ క్లస్టర్ పాఠశాల" ను ఈ క్రింది అంశాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

- ❖ బాలికల నమోదు ఎక్కువగా గల పాఠశాలలు.
- ❖ కనీస వసతులు గల పాఠశాలలు.
- ❖ వీలున్నంతవరకు ఉన్నత పాఠశాల లేక కాంప్లెక్సు పాఠశాలకు ప్రాధాన్యత ఇస్తారు.
- ❖ క్లస్టరు పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు, ప్రత్యేకించి బాలికలకు అందుబాటులో ఉన్న ఉన్నత పాఠశాల.




మోడల్ క్లస్టర్ పాఠశాల